విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 01, నవంబర్ 2022

## చట్ట విరుద్ధంగా వ్యవహరించిన పోలీసులను సస్పెండ్ చేయాలి

**విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం:** చట్టాన్ని అతిక్రమించి చట్ట విరుద్ధంగా వ్యవహరించిన పోలీసులను సస్పెండ్ చేయాలని బార్ అసోసియేషన్ నాయకులు కృష్ణమూర్తి ,తిప్పే స్వామి, సంజీవప్ప, దేవేంద్రలు డిమాండ్ చేశారు. సోమవారం కళ్యాణదుర్గం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి కోర్టు ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూపురంలో పోలీసులు వ్యవహరించిన తీరును తప్పు పట్టి చట్ట విరుద్ధానికి పాల్పడిన పోలీసులను సస్పెండ్ చేయాలని 24 గంటల్లో కోర్టు ముందు హాజరుపరచి వలసిన వ్యక్తులను మూడు రోజులుగా వారి కస్టడీలో ఉంచుకొని ఆ కేసును తీసుకున్న అడ్వకేట్ కమిషనర్ మహమ్మద్ రషీఫ్, న్యాయవాది ఉదయ్ కుమార్ రెడ్డి మరోకపై పోలీసులు కేసు ఎలా నమోదు చేస్తారో చెప్పాలన్నారు. న్యాయవాదులు సంపత్ కుమార్, వెంకటేశులు, దాదాకాందర్, బంగి రవి, బోయలపల్లి రామాంజనేయులు, కృష్ణమూర్తి హరి చక్రవర్తి పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడికి తరలిన సీపీఐ నాయకులు

**విశాలాంధ్ర-యాడికి :** పెద్దవడుగురు మండలవ్యాప్తంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని సోమవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని కలెక్టరెట్కార్యాలయం ఎదుట ధర్నాకు పెద్దవడు గురు మండలం కేంద్రం లోని సిపిఐ కార్యాలయం నుండి సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి సిపిఐ మండలం కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు రంగస్వామి, నారాయణ, ఆదినారాయణ యాదవ్, లింగన్న, అల్లాభకాష్, హుసేన్ పీరా, సుధాకర్ గౌడ్, హాజీవలి, వీరుపాపురం ఆది పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్లపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

**విశాలాంధ్ర-రాప్తాడు:** జిల్లాలోని రైతులు భూముల క్రయ, విక్రయాలు చేసేటప్పుడు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అనంతపురం రిజిస్ట్రార్ మహమ్మద్ అలీ సూచించారు. సోమవారం మండలంలోని బొమ్మేపర్తి గ్రామ సచివాలయాన్ని సందర్శించారు.ఆయా సచివాలయాల పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు నెట్ వర్క్, స్కానింగ్, వెబ్‌క్యామ్‌లతో పాటు రిజిస్ట్రేషన్లు, సెటిల్ మెంట్లు, పార్టీషియన్లు ఎలా చేయాలనే విషయాలపై శిక్షణ ఇచ్చామన్నారు. దీంతో ఏ గ్రామానికి చెందిన వారు అదే గ్రామంలో రిజిస్ట్రేషన్ శాఖ సేవలను పొందవచ్చన్నారు. పంచాయతీ కార్యదర్శి రామచంద్రారెడ్డి, వీఆర్ఓ లింగారెడ్డి, వైసీపీ యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, సర్పంచ్ ఎ.ఆనందరెడ్డి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**విశాలాంధ్ర-తాడిపత్రి:** పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో నివసిస్తున్న సురేష్ అనే బేల్దారి పని చేస్తూ జీవిస్తూ ఉండే వాడు. గత కొన్ని నెలల కిందట విద్యుత్ షాక్ గురై సురేష్ మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబం దిక్కులేని కుటుంబంగా మారింది. కుటుంబాన్ని పోషించేవాడు లేకపోవడంతో ఆర్థికంగా ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమాచారం తెలిసిన రజక సేవా సంఘం నాయకులు సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి తమ సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. అనంతరం మృతుని కుటుంబీకులైన సుజాతకు 11 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించేశారు.

## జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**విశాలాంధ్ర-రాప్తాడు:** ఆత్మకూరు మండల జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్టీఎఫ్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఎంపికైన వారు రాప్తాడు ఏపీ మోడల్ స్కూల్ లో చదువుతుండగా అండర్ -17కు ఐదుగురు విద్యార్థులు, అండర్-14కు ఆరుగురు ఎంపికయ్యారని త్వరలో జరగనున్న జిల్లాస్థాయి పోటీల్లో తలపడతారని ప్రిన్సిపాల్ పద్మజాదేవి, పీఈటీ మల్లికార్జున తెలిపారు

## పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**విశాలాంధ్ర- తాడిపత్రి:** మండలంలోని పెండేకల్ గ్రామ పొలాల్లో అధిక వర్షానికి నష్టపోయిన పంటలను సోమవారం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి రంగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా కురుస్తున్న వర్షాలకు వేరుశనగ,పత్తి తదితర పంటలు దెబ్బతిన్నా యన్నారు. రైతులు సంవత్సరం అంతా పొలం దున్ని,విత్తనం విత్తుకొని, పంట దిగుబడి వస్తుందని రైతులు ఎదురు చూస్తూ ఉంటే అకాల వర్షాలు కురవడంతో రైతులు నష్టపోయారన్నారు. అంతేకాకుండా ఎకరాకు 50 వేలు చొప్పున పెట్టుబడి వెచ్చించి నష్టపోయారు. కావున వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిన పరిశీలించి రైతులకు ఎకరాకు 25 వేల చొప్పున నష్టపరహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య రైతులు గొల్ల పెద్దిరాజు గొల్ల కేశమ్మ లు పాల్గొన్నారు.

## హంద్రీ-నీవాకు నీటిని విడుదల చేయాలంటూ రైతుల ఆందోళన

**విశాలాంధ్ర-ఉరవకొండ:** హంద్రీనీవా కాలువ ద్వారా వస్తున్న నీటిని ఈనెల 21వ తేదీన అర్ధాంతరంగా అధికారులు నిలుపుదల చేశారని, దీనివల్ల నియోజకవర్గంలో హంద్రీ-నీవా కాలువ కింద వేలాది ఎకరాల్లో రైతులు సాగు చేసిన వివిధ రకాల పంటలను తీవ్రంగా నష్టపోతున్నారని, తక్షణమే నీటిని విడుదల చేయాలని కోరుతూ సోమవారం స్థానిక హంద్రీనీవా ప్రధాన కాలువ వద్ద రైతులు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో కూడా నీటిని అర్ధాంతరంగా నిలుపుదల చేయడం వల్ల వేలాది ఎకరాల్లో రైతులు సాగు చేసిన పంటలు తీవ్రంగా నష్టపోయారని, ఈ సంవత్సరం కూడా ముందుగానే నీటిని నిలుపుదల చేయడం వల్ల రైతులలో భయాందోళనలు నెలకొన్నాయన్నారు. ఎకరాకు 20 నుంచి 50 వేల రూపాయల పెట్టుబడులు పెట్టి మిర్చి, వరి పత్తి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు తదితర పంటలను రైతులు సాగు చేశారని, ప్రస్తుతం స్టాండింగ్ పంటలకు నీరు అందక పోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వము మరియు అధికారులు తక్షణమే స్పందించి రైతులు నష్టపోకుండా నీటిని విడుదల చేయాలని పేర్కొన్నారు. ధర్నా చేస్తున్న రైతులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు. రైతుల ఆందోళనకు కాంగ్రెస్, వామపక్షపార్టీలు సంఘీభావం తెలిపారు.

## వీఆర్వోల సమస్యలు పరిష్కరించండి

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** రాష్ట్రంలో గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయబడిన నాటినుండి రెవెన్యూ సేవలు సచివాలయం ఉండే చేయనున్నాము, రెవెన్యూ సేవలు అన్ని కంప్యూటర్ ద్వారా ఆన్లైన్లో చేయాలి అని వీఆర్వోలకు కంప్యూటర్లు విలువైన డాక్యుమెంట్లు భద్రపరచడానికి బీరువాలు ప్రభుత్వం సమకూర్చి గ్రామ రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బొమ్మనహాళ్ తాహసిల్దార్ కార్యాలయం లో తాహసిల్దార్ శ్రీనివాస్ కు సోమవారం వీఆర్వోల మండల సంఘ అధ్యక్షులు సుజాత ఆధ్వర్యంలో మండల విఆర్వోలు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో వీఆర్వోలు యుగంధర్, పర్వీన్ భాను, రామన్న, గోపాల్, రవి, కిరణ్, శృతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**విశాలాంధ్ర-కూడేరు:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో వేరుశనగ, ద్రాక్ష తదితర పంటలు వర్షాలకు దెబ్బతిన్నాయని, వాటికి నష్టపరిహారం చెల్లించాలని సోమవారం అనంతపురం కలెక్టరేట్లో సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, మండల కార్యదర్శి నారాయణమ్మ తదితరులు కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, సిపిఐ సీనియర్ నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు జీతాలు చెల్లించాలి

**విశాలాంధ్ర-కూడేరు:** సత్యసాయికార్మికులకు జీతాలు చెల్లించాలని సోమవారం తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ కు సత్యసాయి వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎం. కృష్ణమూర్తి సత్యసాయి వర్కర్స్ గత మూడు నెలల వేతనాలు ఇవ్వాలని, గ్రాట్యుటి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, హెల్త్ అలవెన్స్ కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, 28. 10. 2022 నుండి నాలుగు రోజుల నుండి సమ్మె చేస్తున్న అధికారులు ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సత్యసాయి వర్కర్స్ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

# సీఎం జగన్‌కు రైతులంటే గిట్టదు

రైతులేకపోతే పిఎం,సీఎం సహా తిండిగింజలుండవు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్

**విశాలాంధ్ర-అనంతపురం అర్బన్:** అధిక వర్షాలతో నష్టపోయిన అనంత జిల్లా రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ,ఏపి రైతు సంఘం జిల్లా శాఖల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు.రైతు.సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్, ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ సీఎం జగన్ కు రైతులంటే గిట్టదని జిల్లాలో అధిక వర్షాలతో అన్నదాతలు కన్నీటి పర్యంతమౌతుంటే ఇప్పటికీ వారిని ఆదుకోకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు.హంద్రీనీవా పంపుసెట్టుకు ప్రభుత్వం విద్యుత్ చార్జీలు చెల్లించలేదని దీంతో కరెంటు సరఫరా లేక హంద్రీనీవా నీటి సరఫరా ఆపివేశారని మండిపడ్డారు.హంద్రీ నీవా నీరు ఆపివేయడంతో కాలువకు ఇరువైపులా లక్షల ఏకరాల పంటలు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.సుమారు 6 వేల మంది రైతులు సబ్సిడి డ్రిప్ ఇరిగేషన్ కోసం రిజిస్ట్రేషన్లు చేశారని అయితే వారికి ఇప్పటి వరకు సబ్సిడి డ్రిప్ పరికరాలు ఇవ్వలేదని ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు.గ్రామీణ ప్రాంతాల్లో అనేకమంది రైతులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల కోసం దరఖాస్తులు చేసుకన్నారని వారికి అతీగతీ లేదని అసహనం వ్యక్తం చేశారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన యోచించి వారికి న్యాయం చేయాలని జిల్లాలో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ జిల్లాలో కురిసిన భారీ వర్షాలు,వరదలతో రైతులు పండించిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అయితే జరిగిన నష్టాలకు రెవెన్యూ అధికారులు వేసిన అంచనాలు అవాస్తవమని విమర్శించారు.అధికారుల నివేదికలు లోపభూయిష్టంగా ఉన్నాయని రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.రైతు లేకపోతే పిఎం,సీఎం సహా తిండి గింజలు లేక అలమటిస్తారని ఏకరువు పెట్టారు. రైతు తలుచుకుంటే అసాధ్యమైంది లేదని 3 నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరం పాటు ఢిల్లీలో జరిగిన రైతు పోరాటాన్ని నేటి పాలకులు గుర్తు చేసుకోవాలన్నారు.వరదలతో ఆయా గ్రామాల్లో రైతులు,ప్రజలు అనేక కష్టాలు ఆడుతుంటే పాలకులు అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. బాధిత రైతులకు న్యాయం జరిగే వరకు సీపీఐ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.అధిక వర్షాలతో ద్రాక్ష,దానిమ్మ,అరటి,బొప్పాయి,పత్తి,పూలతోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.గుత్తి,పామిడి,పెద్దవడుగూరు,కుడేరు,ఉరవకొండ, కళ్యాణదుర్గం, కుందుర్పి, రాయదుర్గం, రాప్తాడు తదితర ప్రాంతాల్లో పంట చేతికొచ్చే పరిస్థితి లేదని విచారం వ్యక్తంచేశారు.వేరుశనగ,పప్పు శనగ,మిరప,టమోటా తోపాటు అన్నిరకాల పంటలు రైతులకు దక్కకుండా పోయాయని భారీఎత్తున అన్నిరకాల పంటలు నష్టాలు చవి చూస్తుంటే సంబంధిత అధికారుల అంచానాలకు పొంతన లేదని ఘాటుగా విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా బాధిత రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని నగరంలో ముంపు ప్రాంతాల్లో బాధిత కుటుంబాలకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం, కూలిన ఇళ్లను ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్ చేశారు.అనంతరం గత మూడురోజులుగా సీపీఐ బృందం జిల్లా పర్యటనలో సేకరించిన దెబ్బతిన్న పంటలు, రైతుల వివరాలను స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ ,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి,రాజారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి,మహిళాసమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతమ్మ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శులు,శ్రీరాములు,గోపాల్ ,రామక్రిష్ణ, నారాయణస్వామి,రంగయ్య, వీరభద్రస్వామి, మల్లికార్జున, నాగార్జున,జిల్లా కార్యవర్గ సభ్యులు,జిల్లా రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ,రామస్వామి గుడి వీధిలలో సోమవారం నిర్వహించిన గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు పాల్గొన్నారు. తహసీల్దార్ అలెగ్జాండర్, ఇంచార్జ్ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ,ఈఓ ఎర్రిస్వామి,మాజీ జడ్పీటీసీ వెంకటరామి రెడ్డి,వైసీపీ నాయకులు బాలరమేష్ బాబు,సర్పంచ్ పందు అనురాధ, ఉపసర్పంచ్ కాస చంద్రమోహన్, గుంత తిరుపతి, బ్రహ్మ నందరెడ్డి,ఎంపీటీసీ సభ్యులు వెంకట నాయుడు, అవుకు నాగరాజు, వార్డుమె oబెర్స్ మేకల రామచంద్ర, బాలపెద్దయ్య, శ్రీధర్,పేరం పరమేశ్వరరెడ్డి, కోట చౌదరి, పరమేశ్వరరెడ్డి, పందు శ్రీరా ములు, తలారి నాగేష్,వెంకటరామిరెడ్డి, సంజీవరా యుడు ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతి అభివృద్ధి చేయాలి

**విశాలాంధ్ర-రాయదుర్గం:** అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించి,అభివృద్ధి చేయాలని కోరుతూ సోమవారం నాడు రాయదుర్గం ఎన్నికల డిప్యూటీ తాహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడానికి మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారని టిడిపి నాయకులు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నాయక్, పురుషోత్తం, కడ్డీపూడి మహబూబ్ బాషా, మాజీ చైర్మన్ ముద్దిగల్లు జ్యోతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు తగదు

**విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం:** ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరసన తెలియజేస్తే అక్రమ అరెస్టులు చేయడం భావ్యమా అని టిడిపి నాయకులు ఉన్నం మారుతి చౌదరి ఎద్దేవా చేశారు. సోమవారం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేలు ఉద్యోగాలు భర్తీ చేయాలని నిరసన తెలియజేస్తే పోలీసులు అక్రమ అరెస్టు చేయడం ఎంతవరకు భాగమని వారు పేర్కొన్నారు. స్థానిక పోలీసు లపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు నిరసనకారులతో కలిసి వినతిపత్రం అందజేశారు.

## సమితి స్థాయి శిక్షణా తరగతులు

**విశాలాంధ్ర- గుంతకల్లు :** పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యా మందిరం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ప్రాంత, సమితి స్థాయి విషయ ప్రముఖుల శిక్షణా తరగతులు సోమవారంతో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి శిశు మందిరాల దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా మంత్రి లింగం సుధాకర్ రెడ్డి ,మాజీ తెలంగాణ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి అయాచితుల లక్ష్మణరావు హాజరయ్యారు.మాట్లాడుతూ 26 జిల్లాల నుంచి శిశు మందిరాలకు చెందిన జిల్లా స్థాయి ప్రముఖులు, ఉపాధ్యాయులు 70 మంది శిక్షణ తరగతులకు హాజరయ్యారు అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దామోదర్ నాయుడు పాఠశాల సమితి సభ్యులు అశ్వత్తమ, జి సుధాకర్ గుప్తా దామోదర్ గుప్తా పవన్ జగన్, హరి ,చింతామణి స్వామి సత్యనారాయణ ,మారుతి ప్రసాద్, రవి, వీర ప్రతాప్, పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం

**విశాలాంధ్ర-అనంతపురం అర్బన్:** ఎ ఐ టి యు సి 103 వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో అట్టహాసంగా నిర్వహించారు.ఈ నేపధ్యంలో యునియాన్ నాయకులు అనుబంధ యూనియన్ల కార్యాలయాల వద్ద ఎఐటియుసి జెండాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఏకైక కార్మిక సంఘం ఎఐటియుసి మాత్రమేనని గుర్తుకు తెచ్చారు.1920 అక్టోబర్ 31న స్థాపించబడిందని నాటి నుండి నేటివరకు అనేక చారిత్రక ఉద్యమాలు నిర్మించి అనేక చట్టాలు సాధించిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తోందని మండిపడ్డారు. సవరణల పేరుతో కొత్త లేబర్ కోడ్స్ ను తీసుకురావడం కార్మికుల పోట్టలు కొట్టడమే నని ఆగ్రహం వ్యక్తం చేశారు.లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్పొరేట్ కంపెనీలను పోషించడమే నని కేంద్రం తన వైఖరిని మార్చుకోవాలన్నారు.రాష్ట్రంలోవైసీపీ ప్రభుత్వం కార్మికుల సమస్యలు ఏఒక్కటి పరిష్కరించలేదని దుయ్యబట్టారు. కార్మిక లోకానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చట్టాలను ఏపి సీఎం జగన్ రెడ్డి రాష్ట్రంలో అమలుచేసేందుకు సుముఖత చూపడం హేయమైన చర్య అని విమర్శించారు.రాష్ట్రంలో కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయటం లేదని, రివర్స్ %ా=జ% విడుదల చేసి ఉద్యోగస్తులను మోసం చేశారన్నారని వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు.ఆటో,హమాలి,వీధి వ్యాపారస్థులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక మార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం మొద్దునిద్ర పోతోందని అసహనం వ్యక్తం చేశారు. కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటానికి ఎ ఐ టి యు సి సన్నద్ధం అవుతోందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కొత్తఊరు లారీ డ్రైవర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు నారాయణస్వామి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్,ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు,మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శ్రీనివాసులు, రామాంజి, నాయకులు రమేష్, కృష్ణానాయక్, వేణు, మంజుల, శివ, నారాయణ, దాసు, వెంకటేష్, మురళి, అక్బర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**గుంతకల్లు :** పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద సోమవారం ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీసీ కుల్లాయప్ప హాజరై పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ మహేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎం డి గౌస్, తలారి సురేష్ ,బి.ఓబులేష్ ,నరసయ్య, గురు స్వామి ,రామాంజనేయులు, లింగమూర్తి ,లింగన్న, చిత్తమురి, రవి, పెద్దయ్య ,కృష్ణమూర్తి ,పుల్లయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: కార్మికుల కోసం ఎనలేని పోరాటం చేసి ఏఐటీయూసీ 8 గంటల పనిని సాధించిందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం సమీపంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం ఇబ్రహీం అధ్యక్షతన జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోపాల్ హాజరై జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెక్రెటరీ అనీఫ్, సిపిఐ నాయకులు ఓంకార్, రైతు సంఘం నాయకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, ANANTAPURAMU.

(In the matter of obtaining permission to sell the property of minor N. Usha Kiran mai)

G.W.O.P. No:51/2022

**Between:**

Saddikuti Bharathi w/o Late N. Bala Krishna Reddy, aged 48 years, Hindu, R/o D. NO: 6/5/626 Sreenagar Colony, Ananthapuram Town & District.

...Petitioner

AND

NIL ...Respondants

**ప్రకటన**

పై నెంబరు కేసు లో మైనర్ బాలిక అయిన N.ఉష కిరణ్మయి తరపున వారి తల్లి గారు అయిన సద్దికూటి భారతి గారు పై కోర్టు నందు మైనరు బాలిక యొక్క ఆస్తిని వారి పోషణకు, విద్యాభివృద్ధికి, కుటుంబ నిర్వహణ ఖర్చుల నిమిత్తము క్రింద షెడ్యులు దాఖలా ఆస్తిని అమ్ముట కోరకు పై కోర్టు యొక్క అనుమతి కొరకు పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. కావున దీనిపైన ఎవరికైనా ఎలాంటి అక్షేపణలు ఉన్న యెడల స్వతహాగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టు నందు 14-11-2022 వ తేదిన ఉదయం 10-30 గంటలకు హాజరై మీ అభ్యంతరములు తెలియ చేసుకొనవచ్చును. అట్లు లేని యెడల పిటిషనర్ పరమున తీర్మాణము చేయబడును.

(A) SCHEDULE

property situated at upparapalli village, Anantapuramu district; with in the SRD of RD of Anantapuramu.

| BABU | Sy-No | AC | AC | AC | H.S | Plot No |
|---|---|---|---|---|---|---|
| Sarkari Khushki | 217, | 27.00 Paiki | 20.25 paiki | 0.05 | 0.020 | 201 |

Plot No: 201 (5 cents)

Bounded by: **East:** plot No: 202, **West:** Sreerami Reddy Land **North:** 30 feet Road, **South:** plot No: 200.

(B)- SCHEDULE

property situated at Kakkalapalli village, Anantapuramu Rural Mandal & District, within the SRD of RD of Anantapuramu.

| BABU | Sy-No | AC | AC | AC | H.S | Plot No |
|---|---|---|---|---|---|---|
| Sarkari Khushki | 22, | 2 1.85 Paiki | 10.00 paiki | 0.02 1/2 | 0.010 | 81 |

Plot No: 81( 0.02 1/2 cents)

**Bounded by: East:** plot No:82, **west:** plot No:80, **North:** 25 feet Road, **South:** plot No: 92

**R. BALAJI NAIK**
**Advocate, Anantapuramu**
**Cell: 9912914502**

మహారాజశ్రీ ధర్మవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ధర్మవరం

o.s 487/21

**Between:**

వాది - జి.రామోజీనాయుడు మరియు ఇతరులు

v/s

ప్రతివాది- జె.నాగమణి w/o లేట్ రాజేంద్రనాయుడు డోర్‌నెంబర్ 12-366, గుల్జార్‌పేట్, అనంతపురము

**సమను**

పైదావాలోని వాదులు ప్రతివాది అయిన మీపైన పైకోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. దాని నిమిత్తము పైకోర్టువారు పై దావాను తేది : 12-11-2022వ తేదిన వాయిదా వేసినారు. కావున పైతేదీన మీరు ప్రత్యక్షముగా కాని, వకీలు ద్వారా కాని హాజరు కావలెనని ఉదయం 10-30గంటలకు హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకోవచ్చును. లేనియెడల పైదావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదాతేది : 12-11-2022

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు

డి.విజయరాఘవేంద్ర
న్యాయవాది - ధర్మవరం.

## మాజీ ఎంపీపీ యాడికి బాబు మృతి

**విశాలాంధ్ర-యాడికి :** మండల సీనియర్ టిడిపి నాయకులు మాజీ మండల అధ్యక్షులు రూపునేని బాలాజీ చంద్రశేఖర్ చౌదరి (యాడికి బాబు) ఆకస్మికంగా మృతి చెందారు. గత వారం రోజులుగా హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుప త్రిలో లివర్ కు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ చికిత్స చేయించుకుంటున్నాడు. సోమవారం పరిస్థితి విషమించడంతో అత్యవసర వార్డుకు తరలించారు. డాక్టర్ల ప్రయత్నాలు విఫలంకగా ఆరోగ్యం తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. యాడికి బాబు మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని మండల టిడిపి నాయకులు వేలూరు రంగయ్య, రుద్రమ నాయుడు, మాదాల అనిల్, చరణ్ తెలిపారు.

## వర్షపాతం నమోదు కేంద్రం పరిశీలన

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** బొమ్మన హాల్ మండలంలో వర్షపాతం సాధారణం కన్నా ఎక్కువగా వర్షపాతం నమోద యినట్లు అర్థ గణాంక శాఖ అమరావతి రాష్ట్ర సంయుక్త సంచాలకులు బసవరాజు అన్నారు. సోమవారం బొమ్మన హాళలో వర్షపాతం నమోదు కేంద్రమును పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. వర్షపాతం నమోదు కేంద్రం లో నమోదైన వర్షపాతం రికార్డులో ఉన్న వర్షపాతం ఒకటిగా ఉందా లేదని తనిఖీ చేశారు. తాహసిల్దార్ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి అహ్మద్ బాషా, ఏఎస్ఓ పర్వతప్ప, ఏ ఈ ఓ గోపాల పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 01, నవంబర్ 2022



# లేపాక్షి భూముల్లో ఉద్యమాలు ఆగవు...ఉద్యమ బాటలోనే రైతులు

**విశాలాంధ్ర-చిలమత్తూరు :** కరువుతో విలువల్ల కరువుతో విలువలాడుతున్న పేద రైతు భూములను బలవంతంగా తక్కువ ధరలకే లాక్కొని వ్యాపారాలు చేస్తున్నారే తప్ప ఒక్క పరిశ్రమ కూడా రాకపోవడం తో రైతులు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య ఆధ్వర్యంలో లేపాక్షి నాలెడ్జ్ హబ్ ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. సోమవారం కొడికొండ చెక్ పోస్ట్ లోని హబ్ వద్ద పెద్ద ఎత్తున రైతులు సిపిఐ నాయకులు కలిసి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ బలవంతంగా లాక్కున్న భూములు పేద రైతులకే ఇవ్వాలని డిమాండ్ వ్యక్తం చేశారు. లేనిపక్షంలో కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములు ఇచ్చి చాలా నష్టపోయామని రైతుల వాపోతున్నారు. పరిశ్రమలు వస్తాయని ఆశలు కానీ నట్టెట్ట ముంచేసారన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది మా బతుకులు మారుతాయి అని ఎంతో ఆశపడ్డారు. కానీ లేపాక్షి నాలెడ్జ్ హబ్ యజమాన్యం ముంచేసారని రైతులు మండిపడుతున్నారు. అరకొర పరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. తప్ప రైతులకు మేలు చేసిన పాపాన లేదన్నారు. తక్కువ ధరకే నా 8848 ఎకరాలు భూమిని సేకరించి బ్యాంకులో తాకట్టు పెట్టుకున్న తప్ప రైతులకు చేసింది శూన్యం అన్నారు. 13 ఏళ్లగా పరిశ్రమల కోసం ఎదురు చూశాం ఇంకెన్నాళ్లు ఎదురు చూడాలని రైతులు కమ్యూనిస్టు పార్టీ నాయకులు కన్ను ఎర్ర చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైఖరి పై రైతులు కామ నాయకులు మండిపడ్డారు. రైతులకు భూములు ఇచ్చేంతవరకు ఉద్యమ బాటలోనే వెళ్తామని జిల్లా కార్యదర్శి అన్నారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు కాటమయ్య, డివిజన కార్యదర్శి శ్రీనివాసులు, గోరంట్ల కార్యదర్శి సుధాకర్, గంగప్ప, లేపాక్షి మండల కార్యదర్శి శివప్ప, వెంకటేశులు, ఈఐఎస్ఎఫ్ చంద్రశేఖర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, కదిరప్ప, కమ్యూనిస్టు పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కరించాలి

**విశాలాంధ్ర-కదిరి :** అగ్రిగోల్డ్ బాధితులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కదిరి మండల తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అసోషియే షన్ కార్యదర్శి ఉత్తన్న,సభ్యులు ఖాదర్ ఖాన్,ఫక్రుద్దీన్,ఆనం ద్‌బాబు,బాధితులుదాదాపీర్,నౌషాద్,నుతాహీర్,హిదాయత్ పాల్గొన్నారు.అత్తార్ మహబూబ్ బాషా మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సంస్థ మూతబడి7 సంవత్సరాలు దాటిన ఇంత వరకు బాధితుల సమస్య తీరడం లేదన్నారు.ముఖ్య మంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మీద నిలబడి అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణం న్యాయం చేయాలని కోరారు.అగ్రిగోల్డ్ ఆస్తులన్నీ ప్రభుత్వం ఆధీనం లోనే వున్నందున వాటిని అమ్మి లేదా బాంకులలో కుదువ పెట్టి బాధితులకు డబ్బులు చెల్లించాలని కోరారు. ఈ నెల 16వ తేదీన ప్రకాశం జిల్లా రావిపాడు గ్రామానికి చెందిన నాగ సుబ్బమ్మ ఆత్మహత్య చేసుకున్న సంఘటన పునరావృతం కాకుండ రాష్ట్ర ప్రభుత్వం తొందరగా చెల్లింపులు చేసి ఆదుకోవాలని కోరారు.

## పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**విశాలాంధ్ర-ధర్మవరం టౌన్:** హిందూపురంలోని అద్వకేట్ కమిషనర్ ఉదయ్, అద్వకేట్ రకీబ్, కోర్టు క్లర్కులు, విధి నిర్వహణలో భాగంగా హిందూపురం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్కు వెళ్లగా,అక్కడ గల సీఐ వారిపై అక్రమంగా కేసులు కట్టి,వారిని అసభ్య పదజాలంతో దూషించడం దాన్ని నిరసనగా ఈనెల 31వ తేదీ నుండి నవంబర్ రెండవ తేదీ వరకు కోర్టు విధులను బహిష్కరిస్తూ,సదరు పోలీసులపై చర్యలు తీసుకోవాలని ధర్మవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ చౌదరి తెలిపారు.వారు మాట్లాడుతూ న్యాయం జరిగేంత వరకు మా పోరాటాలను తీవ్రతరం చేస్తామని తెలిపారు.

## ప్రజలను వంచిస్తున్న ప్రభుత్వం

**విశాలాంధ్ర-పెనుకొండ :** నగర పంచాయతీ నందు సోమవారం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీకే పార్థసారథి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహ కార్యదర్శి సవిత నేతృత్వంలో బాదుడే బాధుడి కార్యక్రమాన్ని 15వ వార్డు 16 వార్డు 18వ వార్డులలో నిర్వహించారు.బాదుడే బాదుడు కార్యక్రమాని ఉద్దేశించి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని, సంక్షేమ ముసుగులో అభివృద్ధి జరగలేదని, నిత్యవసర ధరలు పెరగటం సామాన్యునికి నడ్డి విరిచే విధంగా ఉందని, అలాగే సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలని, ఇసుక, సిమెంటు ధరలు విపరీతంగా పెరిగి నిర్మాణ రంగంలో 18కి రంగాల్లో దెబ్బతిన్నాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలను వంచిస్తున్నారని, కావున ప్రజలు మేల్కోవాల్సిన అవసరం ఉన్నదని తెలియచెప్పుతూ ప్రజలను మేల్కొలుపు తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, రాబోయే ఎన్నికలలో పట్టం కట్టాలని కోరారు. టౌన్ కన్వీనర్ రవిశంకర్,కన్వీనర్ సిద్దయ్య,గుటూరు సూరి,చంద్రకాంతమ్మ,గాయత్రి,రఘు వీర,చౌదరి,అనసూయమ్మ,చిన్నప్పయ్య పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితులు అరెస్ట్

**విశాలాంధ్ర-గోరంట్ల :** మండలం లోని కమ్మవారిపల్లి, గంగంపల్లి గ్రామాలలో జరిగిన చోరీ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి సొమ్ము రికవరీ చేయడంతో పాటు వారిని కోర్టుకు రిమాండ్ కు పంపినట్లు సీఐ సుబ్బరాయుడు తెలిపారు. కమ్మవారి పల్లి గ్రామంలో శ్రీ రంగమ్మ( 75) భర్త లేట్ చలపతి ఇంటి నందు ఈనెల 22 వ తేదీన దొంగతనం జరగడంతో కేసు నమోదు అయిందన్నారు. 31 వ తేదీన ఎన్. నీలయ,(22) తండ్రి రామ్మోహన్,కమ్మవారిపల్లి గ్రామము, గోరంట్ల మండలం మరియు బోయ ఉమాశంకర్, (22) తండ్రి లక్ష్మినారాయణ, కమ్మవారిపల్లి గ్రామము, గోరంట్ల మండలం అను ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి నుండి నగదు 10,000/- రూపాయలు స్వాదినపరుచుకుని మరియు ఈ. గంగంపల్లి గ్రామం నందు నారాయణమ్మ(42) సంవత్సరాలు భర్త లేట్ నారాయణస్వామి ఇంటి నందు ఈనెల 22-10-22 వ తేదీన దొంగతనం జరగగా ఈ దినము 31.10.2022 వ తేదీనా కె.జయచంద్ర(35) సం తండ్రి లేట్ నరసింహప్ప, ఈ.గంగంపల్లి గ్రామము, గోరంట్ల మండలం, ముద్దాయిని అరెస్టు చేసి వారి నుండి 32,000/- నగదును స్వాదినపరుచుకుని ముద్దాయిలను రిమాండుకు పంపడం జరిగిందన్నారు, గోరంట్ల సిఐతో పాటు గోరంట్ల ఎస్సై బాబు, హెడ్ కానిస్టేబుల్ వి.వి. నాయక్, కానిస్టేబుల్స్ రమేష్, వసంత నాయక్, గోవర్ధన్ బృందాలుగా ఏర్పడి ముద్దాయిలను పట్టుకొని వారి నుండి నగదును స్వాధీన పరచుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,ఎస్ ఐ బాబుని,సిబ్బందిని డిఎస్పి రమ్య అభినందించారు.

## స్పందనలో సర్పంచులు వినతి

**విశాలాంధ్ర-చిలమత్తూరు:** రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ విద్యుత్ బకాయిల కోసం గతంలోనే తమ సీఎఫ్ఎంఎస్ ఖాతాలలో వున్న 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్తిగా తీసేసుకుందని, ప్రస్తుతం విడదలైన 15వ ఆర్థిక సంఘం రెండవ విడత నిధుల నుండి 50 శాతం విద్యుత్ బకాయిలు మరియు 6 నెలలు క్లాప్ మిత్రాలకు జీతాలు చెల్లించమని ప్రభుత్వం తెలుపడం భావ్యం కాదని, సర్పంచులుగా తాము గెలిచిన నాటి నుండి పంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాల కొరకు లక్షలాది రూపాయలు వెచ్చించామని, ప్రస్తుతం విడుదలైన నిధులను తమ బిల్లుల చెల్లింపులకు మాత్రమే వినియోగించుకునే అవకాశం కల్పించాలన్నారు నేడు చిలమత్తూరు మండల సర్పంచులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడిఓ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో పాల్గొని ఈఓఆర్డిగారికి స్పందనలో వినతి పత్రాన్నిఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్లందరూ పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ

**విశాలాంధ్ర-పెనుకొండ:** ప్రభుత్వజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు 29వ తేదీన పెనుకొండ నియోజకవర్గం సంబంధించి గోరంట్ల మండలం నందు అండర్ 17 ఆ టల పోటీలు నిర్వహించారు. పోటీల నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు చాలా రంగాలలో తమ ప్రతిభను చాటారు. త్రోబాల్ క్రీడలలో ప్రతిభ చాటినందుకు సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## గుట్కా విక్రయదారులు అరెస్ట్

**విశాలాంధ్ర-ధర్మవరం టౌన్:** పట్టణంలోని అస్సార్ వీధిలో గల కుర్లపల్లి ముజాహిద్దీన్ అనే వ్యక్తి గుట్కాలను విక్రయిస్తుండగా, దాడి చేసి సోమవారం అరెస్టు చేయడం జరిగిందని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. సీఐ మాట్లాడుతూ డిఎస్పి రమాకాంత్ ఆదేశాల మేరకు గుట్కా నిలవలపై, విక్రయ దారులపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని, దీంతో ప్రతిరోజు దాడులు నిర్వహించడం జరుగుతోందని, ఇందులో భాగంగా 665 రూపాయలు విలువచేసే గుట్కాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తదుపరి ముజాహిద్దీన్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. జాకీర్ హుస్సేన్,శివకుమార్,అనిల్ నాయక్‌లను డి.ఎస్.పి రమాకాంత్ అభినందిస్తూ, పట్టణములో ఎక్కడ కూడా గుట్కా విక్రయాలు ఉండరాదని తెలిపారు.

## ఆసక్తి చూపని వాహన వేలందారులు

**విశాలాంధ్ర-సోమందేపల్లి:** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, స్థానిక ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కర్ణాటక మద్యం కేసుల్లో ఉన్న తొమ్మిది వాహనాలను సోమవారం వేలం వేయగా వేలంలో కేవలం ఒక వాహనం మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. వాహనాల ధరలు అధికంగా ఉండడంతో వేలం దారులు వెనుతిరిగి వెళ్లారు.

## అధికారులు ప్రోటోకాల్‌ను తప్పక పాటించాలి

**విశాలాంధ్ర-ధర్మవరం టౌన్ :** మున్సిపల్ అధికారులు తప్పనిసరిగా ప్రోటోకాల్ ను పాటించి, సహకరించాలని మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల పేర్కొన్నారు.సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ హాల్లో కౌన్సిల్ సమావేశమును నిర్వహించారు. అజెండాలోని 36 అంశాలు టేబిల్ అజెండాలోని 16 అంశాలపై చర్చించి కౌన్సిలర్ల ద్వారా ఆమోదం పొందారు. తదుపరి సమావేశంలో కుక్కల బెడద, పందుల బెడద, వీధిలైట్లు, డ్రైనేజీ తదితర సమస్యలపై ఉత్కంఠంగా చర్చలు కొనసాగాయి. తదుపరి కౌన్సిలర్లు జెసిబి రమణ, మాసపల్లి సాయికుమార్, గజ్జల శివయ్య, చందమూరి నారాయణరెడ్డి లు మాట్లాడుతూ వార్డుల్లో ఏదైనా కార్యక్రమాలు జరిగితే కనీసం కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకపోవడంపై అధికారులపై మండిపడ్డారు. వార్డుల్లో ఏదైనా పనులు జరిగితే ఆ పనులు వివరాలు మాకు తెలియటం లేదని, ప్రజలకు మేము ఏమీ సమాధానం ఇవ్వాలని వారు ప్రశ్నించారు. ప్రతి కౌన్సిల్ మీటింగ్లో సమస్యలు తెలిపిన కూడా అధికారులు తగిన చొరవ చూపకపోవడం వల్లనే పట్టణ ప్రజలకు తాము సమాధానం ఇవ్వలేకపోతున్నామని కౌన్సిలర్లు వాపోయారు. కౌన్సిలర్లకు ఏదైనా సమాచారం ఇవ్వాలంటే కేవలం మెసేజ్ ఇస్తూ చేతులు దులుపుకోవడం సరైన పద్ధతి కాదని, తప్పనిసరిగా ఫోను చేస్తే మరింత బాగుంటుందని తెలిపారు. . మొత్తం మీద కౌన్సిల్ సమావేశం జరగడం, ఆ తర్వాత కౌన్సిలర్లు సర్దుకోవడం జరిగింది.ఇకనుంచి వార్డు సమస్యలు నా దృష్టికి తీసుకొని వస్తే, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు పరిష్కార దశగా కృషి చేస్తానని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ ఆనంద్, ఇంచార్జ్ టిపిఓ రహమాన్, డి ఈ. వన్నూరప్ప, వైస్ చైర్మన్లు పెనుజూరు నాగరాజు, భాగ్యలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్లు మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, కో ఆప్షన్ నెంబర్లు కరీం, భూశెట్టి రామకృష్ణ, షేక్ షమీం, వార్డు కౌన్సిలర్లు, కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ఏర్పాటు చేయాలి

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయాన్ని నల్లమాడ మండలం మసకవంక పల్లి గ్రామంలో ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ కోరారు. సోమవారం స్పందనలో మసకవంకపల్లి గ్రామ ప్రజలు కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు. విద్యార్థి నాయకుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మసకవంకపల్లి ప్రజల వద్దకే పాలన పేరుతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ లో భాగంగా మసక వంకపల్లి గ్రామానికి సచివాలయాన్ని కేటాయించారు. కానీ ఆ గ్రామంలో సచివాలయ విధులు నిర్వర్తించకుండా మసకవంకపల్లి గ్రామపంచాయతీలో లేని,ఆ గ్రామం నుండి 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోపేపల్లి లో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు రోడ్డు మార్గం లేక ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రానికి చేరుకొని,తదుపరి మరొక వాహనం ద్వారా గోపేపల్లికి వెళ్లాల్సి వస్తుందన్నారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు కావాలన్నా వృద్ధాప్య వితంతు పెన్షన్ దారుల సమస్యలు విద్యార్థులకు అర్హత సర్టిఫికెట్లు కావాలన్నా అధికారులకు తమ సమస్యలు తెలపడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ప్రజల వద్దకే పాలన పేరుతో ప్రభుత్వం సచివాలయాలను కేటాయిస్తే రాజకీయ నాయకులు అధికారులు కుమ్మక్కై కాసుల కక్కుర్తి కోసం ప్రజలు ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.గ్రామస్థులు సచివాలయ సేవలను, రైతు భరోసా సేవలను,వై యస్ అర్ విలేజ్ క్లినిక్ అందించే సేవలను వినియోగించుకొనే పరిస్థితి లేకుండా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.కావున మసక వంకపల్లి గ్రామంలోని సచివాలయాన్ని ఏర్పాటు చేసి విధులు నిర్వహించాలని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రామస్తుడు లక్ష్మీపతి మాట్లాడుతూ సచివాలయ సమస్యను ఆగస్టు ఒకటవ తేదీ కలెక్టర్ ఆఫీసులో స్పందన కార్యక్రమంలో అర్జీ ఇవ్వగా 21 రోజుల తర్వాత సమస్య పరిష్కారమైందని మొబైల్ నెంబర్ కి మెసేజ్ వచ్చిందని ఈరోజు అర్జీ ఇవ్వడానికి వస్తే ఈ సమస్య మా పరిధిలో లేదని కలెక్టర్ ఆఫీసులో అర్జీ కూడా తీసుకోలేదని ఇంక మా సమస్యలు ఎవరికి తెలియచేయాలని కలెక్టర్ గారు స్పందించి మసక వంకపల్లి గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ గారిని కోరారు. గ్రామానికి చెందిన వృద్ధులు,మహిళలు,రైతులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల అధికారులతో సోమవారం పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం భువన విజయం నందు అధికారులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ మరియు సబ్ కలెక్టర్ కార్తిక్ పాల్గొని అధికారులతో సమీక్ష సమావేశాన్ని గ్రామస్థాయిలో నిర్మాణంలో ఉన్నటువంటి గ్రామ సచివాలయాలు, అంగన వాడి కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు ఇటువంటి త్రుతగతిన పూర్తి చేయాలని, వచ్చే జనవరి నాటికి నిర్మాణాలు పూర్తి చేసి ప్రభుత్వానికి అంకితం చేయవలసిన బాధ్యత ఉన్నదని, సమస్యలు ఉంటే తెలపాలని,అధికారులు అలసత్వాన్ని వీడి కాంట్రాక్టర్లతో పనులు పూర్తి చేసిన అవసరము బాధ్యత ఉందని,చిన్నచిన్న కుంటి సాకులు చెబుతూ కాలక్షేపం చేయటం మంచి పద్ధతి కాదని,ఈ నిర్మాణ రంగాలపై శ్రద్ధచూపాలని,ప్రభుత్వానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉన్నటువంటి సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు వాటి నిర్మాణాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఇంజనీరింగ్ అధికారులను సచివాల ఇంజనీరింగ్ సిబ్బందిని కోరారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ గోవిందరెడ్డి, డివిజనల్ సాయి ఇంజనీరింగ్ అధికారులు, సచివాల ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**విశాలాంధ్ర - గోరంట్ల :** సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అధ్యాయంలో గోరంట్ల మండల తాహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. ఏఐటియుసి పవర్లూమ్ కార్మికులు అంతకంతకు కొనసాగుతున్న జీవితాలు, రెక్కల ఆడదే గాని డొక్కా నిండని పరిస్థితి,కొన్ని సంవత్సరాల నుండి అద్దె ఇల్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. కొద్ది పాటి కూలీలతోనే జీవనం సాగిస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. పవర్లూమకార్మికులను గుర్తించి, ప్రభుత్వం, మండల అధికారులు పవర్లూమ్ కార్మికులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు అరుణ్ కుమార్ రెడ్డి, మండల కార్యదర్శి సుధాకర్, మండల సహాయ కార్యదర్శి సురేష్ బాబు, ఏ ఐ యు టి సి సభ్యులు, జి రామకృష్ణ, టి మహేష్, టి చంద్రమోహన యు బాబు, పి శంకర, మెహిరి భాష, మల్లికార్జున, వెంకటేష్, బాలాజీ, ప్రసాద్, శివానంద, విష్ణు, చాన్‌బాషా, శేషాద్రి, గోపాల, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## బాధితునికి ఆర్థిక సహాయం

**విశాలాంధ్ర - పెనుకొండ:** పెనుకొండ మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పోతన్న కుమారుడు సుబ్రహ్మణ్యం అనారోగ్యంతో బాధపడుతుండగా వారికి ఆర్థిక సాయం అందజేసిన శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ ఇన్చార్జి బికె.పార్థసారథి ఆయనతోపాటుగా కన్వీనర్ సిద్దయ్య. బాబుల్ రెడ్డి.గోపాల్.నాగప్ప, రమేష్‌నాయుడు, రామాంజనేయులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** కార్మికుల సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఏఐటీయూసీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బయన్న పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తి ఆర్టిసి డిపోలో ఏఐటియుసి ఆవిర్భా దినోత్సవం జెండా ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బయన్న మాట్లాడుతూ ఏఐటియుసి చికాగో పోరాటం వల్ల కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని సాధించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు కోడ్స్ గా విభజించి కార్మికుల అన్యాయం చేస్తుందన్నారు. 1920 అక్టోబర్ 31న స్థాపించడం జరిగిందన్నారు. ఏఐటియుసి స్థాపించి నేటికి103 సవంత్సరాలు గడిచిందన్నారు.కార్మికుల హక్కుల కోసం సుదీర్ఘ పోరాటాలు చేశారన్నారు.భవిష్యత్ లో సమరశీల పోరాటాలను నడిపించే ఏకైక సంఘం ఏఐటియుసి ఒక్కటేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ నాయకులు రమణప్ప, చెన్నప్ప, ఆదెన్న, ధనుంజయ శెట్టి, ఏఐటీయూసీ నాయకులు జయలక్ష్మి,వెంకటరాముడు,నరేష్ పాల్గొన్నారు.

**విశాలాంధ్ర-కదిరి:** కదిరి పట్టణంలో ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.సోమవారం సత్యసాయి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురేంద్ర చౌదరి,మధు నాయక్ జెండా ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ఉద్యమాలు చేసి సాధించుకున్న 44చట్టాలను నాలుగు కోడ్ గా విభజించి కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సమరశీల పోరాటాలు చేయడానికి ఏఐటియుసి సిద్ధంగా ఉందన్నారు.

**విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:** కార్మికుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం కదిరి గేటు వద్ద ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేశారు. మధు తో పాటు చేనేత కార్మిక సంఘం కార్యదర్శి వెంకటనారాయణ మాట్లాడుతూ ఏఐటీయూసీ చికాగో పోరాటం వల్ల కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని సాధించడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని మండిపడ్డారు. ఏఐటియుసి స్థాపించి నేటికీ 103 సంవత్సరాలు గడిచింది అన్నారు. కార్మికుల హక్కుల కోసం సుదీర్ఘ పోరాటాలు , భవిష్యత్తులో సమరశీల పోరాటాలను నడిపించే ఏకైక సంఘం ఏఐటియుసి ఒక్కటేనని తెలిపారు.సిపిఐ పట్టణ కార్యదర్శి,సహాయ కార్యదర్శి రవి,రమణ,చేనేత పట్టణఅధ్యక్షులు వెంకటస్వామి,నాయకులుసురేష్,శ్రీధర్,మల్లికార్జున, నారాయణస్వామి,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతులయ్య,మురళి పాల్గొన్నారు.

## కులాల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలి

**విశాలాంధ్ర-రొళ్ల:** గత నాలుగు రోజులుగా మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్.తిప్పేస్వామి మరియు దళిత నాయకులపైన దుర్భాషలాడి దళితుల మధ్య అగ్గి రాజేస్తున్న పరిస్థితి మానుకోవాలని సింగిల్ విండో అధ్యక్షులు మోతిరామ్ నాయక్,మార్కెట్ యార్డు డైరెక్టర్ అలుపనపల్లి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని స్థానిక వ్యవసాయ సహకార సంఘం మందిరంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ఎం.తిప్పేస్వామి అవినీతికి పాల్పడి ఉంటే రుజువు చేయాలే తప్ప ఛోటా నాయకులతో ఇష్టమొచ్చినట్లు మాట్లాడించడం సరైంది కాదని హెచ్చరించారు. ఒక దళితుడి వై ఉండి డీ.హెచ్ పి.ఎస్ అధ్యక్షుడు హనుమంతుని పై విమర్శలు చేయడం ఎంతవరకు తగునని మరోసారి ఇలాంటి విమర్శలు చేస్తే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. గత కాలంలో దళితులపై చిన్నచూపుచూసి తుంగలో తొక్కారు. ప్రస్తుతం దళిత ఎమ్మెల్యే దళితులకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేక ఆయనపై విమర్శలు చేయడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు వైస్ సర్పంచ్ రవికుమార్,రంగప్పరాజు,ఆంజినేయులు,దేవదాస్,రవికుమార్,ఎం.డీ నాగేంద్ర , ఎర్రగుంటప్ప, మహంతేష్,నాగేంద్ర,తిప్పేమల్లప్ప,రాజు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

**విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:** ధర్మారంలో జనాభాకు అనుగుణంగా హిందూ స్మశాన వాటిక లేదని ఏళ్లు గడిచిన అధికార పార్టీ ఏమాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని, వెంటనే హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని బిజెపి పట్టణ రూరల్ అధ్యక్షులు డిష్ రాజు, చిగిచెర్ల అరవింద్ రెడ్డిలు సోమవారం హైందవ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షను చేపట్టారు. నాయకులు రాప్తాటి రాము, దుస్సా కృష్ణ, నిరంజన్ యాదవ్,చట్టా నారాయణస్వామి, పూజారి మల్లికార్జున, శంకర, ఆటో రషీద్, గొట్లూరు వెంకటేష్, పోతుకుంట శ్రీనివాసులు, నారాయణస్వామి, గట్టు నాగరాజు, పులిచెర్ల వేణుగోపాల్, గుండా పుల్లయ్యలు పాల్గొన్నారు.

## వేరుశెనగ పంట కొత్త ప్రయోగాలు

**విశాలాంధ్ర-సోమందేపల్లి:** మండల పరిధిలోని పందిపర్తి గ్రామంలో వేరుశె నగ పంట కోత ప్రయోగాలు మండల వ్యవసాయ అధికారి కవితా రాణి,మండల గణాంక అధికారి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పందిపర్తి గ్రామ రైతు మెహబూబ్ భాష పొలంలో సర్వేనెంబర్355-3 లో గల వేరుశనగ పంటను 5 లి5 చదరపు గజాలలో పంట కోత ప్రయోగాలు చేయడం జరిగిందని ఇందులో స్థూల, నికర దిగుబడి 0.675 కిలోలు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. వీఆర్వోలు,సచివాలయ వ్యవసాయ అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## యువకుడు బలవన్మరణం

**విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్:** మండల పరిధిలోని బొమ్మి రెడ్డి పల్లికి చెందిన యువకుడు మోహన్ రాజ(37) బలవన్మరణం కు పాల్పడారు.బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు తరుచూ గుండె నొప్పితో బాధడుతూ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డారని తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.పోస్ట్ మార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వసుపత్రికి తరలించారు.

## వైద్యాధికారి కి ఘన సన్మానం

**విశాలాంధ్ర-పరిగి :** పరిగి మండలం ప్రాథమిక వైద్యశాల నందు వైద్యాధికారిగా పని చేస్తూ ఇటీవల పదోన్నతి పొంది హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీపై వెళ్లినటువంటి డాక్టర్ శ్రీ క్రాంతి ని ఘనంగా సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ ప్రాథమిక వైద్యాధికారిగా పనిచేస్తూ అందరికీ ఎన్నో సేవలు అందించిన వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంతి భవిష్యత్తులో ఎంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## వాహనం నుండి పడి యువకుడు మృతి

**విశాలాంధ్ర-సికేపల్లి:** రాప్తాడు నియోజకవర్గం సికేపల్లి మండలంలోని కొత్తకోట బసంపల్లి గ్రామాల మధ్య ధర్మవరం-పుట్టపర్తి రహదారి పై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నపరెడ్డిపల్లి కాలనీకి చెందినపెమ్మల చంద్ర(20) ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంలో ధర్మవరం నుండి తన స్వగ్రామమైన చిన్నపరెడ్డిపల్లి కాలనీకి బయలుదేరారు. ఈ క్రమంలో బసంపల్లి సమీపాన రహదారిపై ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో యువకుడు బండి పై నుండి రోడ్డు ప్రక్కకు ఎగిసిపడ్డాడు. ఈ ప్రమాదంలో మృతుడు చంద్ర అపస్మార్ధ స్థితిలోకి వెళ్లడంతో ఎవరు గమనించకపోవడంతోయువకుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.చిన్నపరెడ్డి పల్లి కాలనీ గ్రామానికి చెందిన జయ రాములు కుమారుడు చంద్రగా గుర్తించారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు సికేపల్లి పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. పోలీసులు శవాన్ని పంచనామా నిమిత్తము ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అకస్మిక తనిఖీ

**విశాలాంధ్ర-లేపాక్షి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సోమవారం ఉదయం జిల్లా వ్యాధి నిరోదక టీకాల అధికారి డాక్టర్ క్రిష్ణయ్య తనిఖీ చేసారు. ప్రభుత్వం పంపిణి చేస్తున్న వ్యాధి నిరోదక టీకాలు అందుబాటులో వున్నాయా, 12 గ్రామ పంచాయితీలకు ఈ టీకాలు సరఫరా చేస్తున్నారా లేదా అనే వివరాలపై అక్కడున్న స్పిందితో చర్చించారు. అనంతరం పిహెచ్ సిలోని రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు. జిల్లా సూపర్వైజర్ లక్ష్మన్న, డాక్టర్ వెంకటచిరంజీవి, డాక్టర్ సోదరనాయక్, ఎంపిహెచ్ ఈఓ సుదర్శనతో పాటు వైద్య సిబ్బంది ఆయన వెంటవున్నారు.